## క్లుప్తంగా

### కొత్త చట్టాలపై అవగాహన తప్పనిసరి

పెబ్బేరు రూరల్: కొత్త చట్టాల అమలులోకి వచ్చిన నేపథ్యంలో నేరాలకు పాల్పడే వారికి శిక్ష కఠినంగా ఉన్నాయని, గొడవలకు తావు లేకుండా అందరూ సామరస్యంగా ఉండాలని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం ఆయన శ్రీరంగాపురం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో రోడ్డు భద్రత, కొత్త చట్టాలు, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఆవశ్యకత, నకిలీ విత్తనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు అమ్మాయిలపై నిర్లక్ష్యం వహించకుండా అబ్బాయిలతో సమానంగా చదివించాలని కోరారు. బాల్యవివాహాలు చేయడం నేరమని, ప్రోత్సహించిన వారికి కఠిన శిక్షలు ఉంటాయన్నారు.

### చిట్టెం నర్సిరెడ్డికి బీఆర్‌ఎస్ నాయకుల నివాళి



ఆత్మకూర్: మక్తల్ దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి 19వ వర్ధంతిని పురస్కరించుకొని బీఆర్‌ఎస్ మండల నాయకులు ఘన నివాళులర్పించారు. గురువారం దివంగత చిట్టెం నర్సిరెడ్డి, చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి సమాధులపై పుష్పగుచ్ఛాలు ఉంచారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ వైస్‌చైర్మన్ నాగభూషణ్‌గౌడ్, కౌన్సిలర్లు మండ్ల రామకృష్ణ, చెన్నయ్య, పోషన్న, తబస్సుంమోసిన్, మాజీ సర్పంచ్‌లు అంజి, కోఆప్షన్ రియాజ్‌అలీ, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, షంశీర్, సర్దార్ పాల్గొన్నారు.

### తాగునీటి దాతకు సత్కారం



ఆత్మకూర్: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఐదేళ్లుగా విద్యార్థులకు మినరల్ వాటర్ అందిస్తున్న దాత అనిల్‌కుమార్‌గౌడ్‌ను అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఐదేళ్లుగా పాఠశాలలోని 500 మంది విద్యార్థినులకు ప్రతినిత్యం తన సొంత డబ్బులతో మినరల్‌వాటర్ అందించడం అభినందనీయమని అధ్యాపకులు కొనియాడారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం కొండాపురం బాలరాజు, పాఠశాల చైర్మన్ మంజుల, ఉపాధ్యాయులు అనిల్‌గౌడ్‌ను అభినందించారు.

### నేడు అమరచింత బంద్

అమరచింత: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ శుక్రవారం అమరచింత బంద్‌కు పిలుపునిచ్చినట్లు హిందూ ఐక్యవేదిక నాయకులు తెలిపారు. పట్టణంలోని రాజకీయ నాయకులు, వ్యాపారులు, వీధి వ్యాపారులు, పాఠశాలల యాజమాన్యులు తమకు సహకరించి బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలుగా ఉన్న హిందువులపై జరుగుతున్న దాడులను మానవతా వాదులందరూ వ్యతిరేకించి బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేర్వరాజు, క్యామభాస్కర్, విజయ్, అనిల్ పాల్గొన్నారు.

### నోటుపుస్తకాల వితరణ

చిన్నంబావి: మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్‌రావు ఇంగ్లిష్ డైరీలు, నోట్ పుస్తకాలను వితరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు కార్పోరేట్ స్థాయికి ఎదగలన్నాదే తమ లక్ష్యం అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.



పాన్‌గల్‌లో జాతీయ జెండాలతో నృత్యం చేస్తున్న విద్యార్థులు



కొత్తకోట పీఏసీఎస్ కార్యాలయం వద్ద..



అమడబాకుల కస్తూర్బాగాంధీ పాఠశాల వద్ద..



ఆత్మకూర్‌లోని కోర్టు ఆవరణలో..

# మువ్వన్నెల జెండా రెపరెపలు

వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలో గురువారం 78వ జాతీయ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థులు జాతీయభావం ఉప్పొంగేలా నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. కొందరు విద్యార్థులు జాతీయ నాయకుల వేషాధారణలో అలరించారు. యువత బైక్ ర్యాలీలతో తిరంగా జెండాలతో పుర వీధుల గుండా సందడి చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల వద్ద ఆయా మేనేజర్లు, వనపర్తి ప్రధాన తపాలా కార్యాలయం వద్ద సూపరింటెండెంట్ భూమన్న, ఆర్‌అండ్‌బీ డీఈ కార్యాలయం వద్ద నిరంజన్, డివిజన్ కార్యాలయం వద్ద డీఈ శ్రీనివాసులు, ఏఈ కార్యాలయం ఎదుట ఏఈ రాజయ్యగౌడ్, జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ రంగారావు, ఆర్టీసీ డిపోలో డీఎం వేణుగోపాల్, మున్సిపల్ కార్యాలయంలో పుర చైర్మన్ మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో లైబ్రేరియన్ శ్రీనివాసులు జాతీయ జెండాను రెపరెపలాడించారు. అదే విధంగా కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాల్లోనూ ఆయా జిల్లా అధ్యక్షులు జాతీయ జెండాను అవిష్కరించారు. బీజేపీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుర వీధుల్లో 78 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.

ఆత్మకూర్: స్థానిక జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శిరీష, తహసీల్దార్ రాజు, సీఐ శివకుమార్, ఎస్‌ఐ నరేందర్, ఏఎస్‌ఐ బీచుపల్లి, ఎంపీడీఓ సుజాత, విండో అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, రేచింతలలో లక్ష్మీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి తదితరులు వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంపై చైర్‌పర్సన్ పి.సుఖేశిని, మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రవీందర్‌బాబు, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ ఎం.వెంకటేశ్వర్లు జెండావిష్కరణలు చేశారు. పోలీస్ సర్కిల్ కార్యాలయంపై సీఐ రాంబాబు, పోలీస్‌స్టేషన్‌పై ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి, ఎక్సైజ్ కార్యాలయంపై సీఐ కరుణ, కొత్తకోట, రామకృష్ణాపురం సింగిల్ కార్యాలయాలపై చైర్మన్లు కొట్టం వంశీధర్‌రెడ్డి, వాసుదేవారెడ్డిలు జెండావిష్కరణలు చేశారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంపై టీపీసీసీ కార్యదర్శి జి.మధుసూదన్‌రెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ఎన్ సూర్యకుమార్, గుంత మౌనిక, పి.విశ్వేశ్వర్, పీఏసీఎస్ సీఈఓలు బాలరాజు, రాఘవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



వనపర్తిలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

**పెద్దమందడి మండలంలో..**

తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీడీఓ సద్గుణ, పోలీస్‌స్టేషన్‌పై ఎస్‌ఐ శివకుమార్, పీఏసీఎస్ కార్యాలయంపై విష్ణువర్ధన్‌రెడ్డిలు జెండావిష్కరణ చేశారు. మోజర్ల ఉద్యానవన కళాశాలలో జెండావిష్కణలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అమరచింత: మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రమేష్‌రెడ్డి, మున్సిపల్ కార్యలయం వద్ద చైర్‌పర్సన్ మంగమ్మ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ సురేష్‌కుమార్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో కమిషనర్ నురుల్‌నదీం, వైస్ చైర్మన్ జీఎస్.గోపి పాల్గొన్నారు.

పాన్‌గల్: ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీడీఓ గోవింద్‌రావు, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ సుభాష్‌నాయుడు, పోలీస్‌స్టేషన్‌పై ఎస్‌ఐ శ్రీనివాసులు, సింగిల్ విండో కార్యాలయంపై విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రంథాలయంపై గ్రంథాలయ సహాయకుడు ఎగ్బాల్, ఎమ్మార్సీ కార్యాలయంపై నోడల్ ఆఫీసర్ శ్రీనివాసులు, జూనియర్ కళాశాలపై ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వెంకటేష్, పీహెచ్‌సీపై డాక్టర్ చంద్రశేఖర్, విద్యుత్ సబ్‌స్టేషన్‌పై ఏఈ చందన్‌కుమార్ రెడ్డి, రైతు వేదికపై ఏఓ సాజిద్‌రహమాన్, ఐకేపీ కార్యాలయంపై ఏపీఎం సక్రూనాయక్ తదితరులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

గోపాల్‌పేట: మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ తిలక్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శేఖర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ హరిప్రసాద్, రేవల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీదేవి జెండాలను ఆవిష్కరించారు. గోపాల్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. గోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ దామోదర్‌రెడ్డికి జిల్లా కేంద్రంలో ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం ఉత్తమ సేవా పథకం అందించారని పోలీసులు తెలిపారు.

వీపనగండ్ల: తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద ఏఓ డాకేశ్వర్‌గౌడ్, ప్రెస్‌క్లబ్ వద్ద అధ్యక్షుడు కృష్ణయ్య, మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద అధ్యక్షురాలు శాంతమ్మ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద వైద్యాధికారిణి ప్రియాంక, పశువైద్య కార్యాలయం వద్ద వెటర్నరీ అసిస్టెంట్ శివాజీ జాతీయ జెండాలను ఎగరవేశారు.



పామిరెడ్డిపల్లిలో..



మార్కెట్ యార్డులో..

పెబ్బేరు రూరల్: ఎంపీడీఓ రాఘవ, ఎంఈఓ శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ యాదగిరి తదితరులు వారి వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కడుకుంట్ల గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు కీ.శే. బాల్‌రాం భార్య సీతమ్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ జలంధర్‌రెడ్డి, సిబ్బందితో కలిసి ఆమెను శాలువాతో సన్మానించారు.

**శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల్లో..**

ఎంపీడీఓ రవీందర్, ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, హరిప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్లు మురళిగౌడ్, లక్ష్మి, మండల వైద్య అధికారి రాముడు, వసుంధర, వ్యవసాయ అధికారి చంద్రమౌళి, ఎస్‌ఓ వాణి, పద్మ వారి కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో మొదటగా పోలీస్‌స్టేషన్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేయగా.. అక్కడి నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలతో పాటుగా చివరగా తహసీల్దార్ కార్యాయం వద్ద తహసీల్దార్ పాండునాయక్ జెండావిష్కరణ చేశారు. మామిడిమాడ ఉన్నత పాఠశాలలో గతేడాది ఉత్తమం జీపీఏ సాధించిన విద్యార్థులకు గ్రామస్తుడు చాంద్‌పాష వెండి పతకాలను అందించారు.



మదనాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..



శ్రీరంగాపురంలో..



ఆత్మకూర్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థులు



వీపనగండ్ల తహసీల్దార్ కార్యాలయంలో..



పాన్‌గల్ తహసీల్దార్ కార్యాలయంలో..



అమరచింతలో..



గోపాల్‌పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద..



మామిడిమాడలో..



పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో..

## బైక్ చోరీ: కేసు నమోదు

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఇంటి వద్ద ఖాళీ స్థలంలో పార్క్ చేసిన బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. పట్టణ కేంద్రానికి చెందిన సి.ఆంజనేయులు తన (టీఎస్32సీ8052) బైక్‌ను స్నేహితుడైన శ్రీకాంత్‌కు ఇచ్చాడు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో ఆంజనేయులుకు ఫోన్ చేసి బైక్ ఇస్తానని చెప్పాడు. దీంతో విద్యానగర్ కాలనీలోని తన మేనమామ ఇంటికి వద్ద ఖాళీ స్థలంలో బైక్‌ను పెట్టమని చెప్పగా.. శ్రీకాంత్ అక్కడే బైక్ పార్క్ చేశాడు. ఉదయం చూసే సరికి బైక్ కనిపించకపోవడంతో.. పోలీసులను ఆశ్రయించాడు. ఇటీవల విద్యానగర్ కాలనీలో ఇళ్ల ఎదుట ఉంచిన బైకుల నుంచి రాత్రి వేళల్లో గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ దొంగతనం చేయడం సర్వసాధారణంగా మారిపోయింది. కాలనీలో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలను అరికట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

పెంట్లవెల్లి: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో కార్యకర్తలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. కృష్ణానది తీరాన ఉన్న మల్లేశ్వరం, మంచాలకట్ట గ్రామాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరుతూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం ఇచ్చారు. విద్యా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను వివరించారు. కార్యక్రమంలో రామన్‌గౌడ్, పల్లపోతుల గోపాల్, ఎండీ కబీర్, నరసింహనాయుడు, బాలరాజు, మూలెకుమార్, రేణు, ఆసీఫ్ రవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

## వనపర్తిలో హైపర్ ఆది సందడి

వనపర్తిటౌన్: జిల్లాకేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో గురువారం ఓ ఫ్లెక్సీ దుకాణం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బుల్లితెర నటుడు హైపర్ ఆది హాజరయ్యారు. ఆయనను చూసేందుకు పట్టణవాసులు, అభిమానులు ఎగబడ్డారు. ఆదితో సెల్ఫీలు తీసుకునేందుకు యువత పోటీపడటం కనిపించింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యువత స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకోవడం అభినందనీయమని ఆయన కొనియాడారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

పెబ్బేరు రూరల్: రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం రైతుల ఖాతాల్లో రూ.2లక్షలు జమచేయడంపై కాంగ్రెస్ నాయకులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వనపర్తి మండలంలోని కడుకుంట్ల చౌరస్తాలో ముఖ్యమంత్రి చిత్రపటానికి నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు.

## గ్రామపంచాయతీకి ఫ్రీజర్ అందజేత

కొత్తకోట రూరల్: మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఉలుపాల పార్వతీశంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామ పంచాయతీ కార్యదర్శి జైపాల్‌రెడ్డికి అందజేశారు. గురువారం ఉలుపాల పార్వతీశంరెడ్డి జయంతిని పురస్కరించుకొని ప్రజల అవసరాలను గుర్తిస్తూ గ్రామంలో ఎవరైనా చనిపోతే వారిని గౌరవంగా సంతాపం తెలిపేందుకు ఈ ఫ్రీజర్ బాక్స్ ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో పంచాయతీకి అప్పగించామన్నారు. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే ఫ్రీజర్ బాక్స్ తీసుకొచ్చేందుకు కొత్తకోట, పెబ్బేరు, వనపర్తి పట్టణాలకు వెళ్లేవారమని ప్రస్తుతం అలాంటి సమస్య లేకుండా గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్‌ను అందజేయడంపై గ్రామస్తులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్వతీశంరెడ్డి భార్య నిర్మలమ్మ, తల్లి శివనాగమ్మ, గ్రామ పెద్దలు, యువకులు ఉన్నారు.



దాతలను సన్మానిస్తున్న గ్రామస్తులు

## పాఠశాల అభివృద్ధికి దాతల కృషి

వనపర్తిటౌన్: పాఠశాలకు వనరులు సమకూర్చి, అభివృద్ధి చేసేందుకు ప్రజలు ఏకతాటిపైకి వచ్చారు. జెడ్పీహెచ్ఎస్ చిట్యాల పాఠశాలకు కావాల్సిన వనరులు సమకూర్చేందుకు ఓ నిధిని ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో గ్రామస్తులు విరాళాలు ప్రకటించినట్లు హెడ్‌మాస్టర్ గణేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధి కోసం గ్రామస్తులు ఏకతాటి పైకి రావడం హర్షనీయమన్నారు. మాజీ సర్పంచ్ భానుప్రకాష్ సోదరులు రూ. 2.50లక్షలు, పడమటితండాకు చెందిన పుల్లానాయక్ రూ.16వేలు, మచ్చ వెంకటయ్య రూ. 15వేలు, చిన్న కోటయ్య, గద్వాల కృష్ణ, మచ్చ మహేష్ రూ. 10వేల చొప్పున, జి. రమేష్, రాజు, పానుగంటి తిరుపతయ్య, కృష్ణ, స్వామి రూ. 5వేల చొప్పున, చెరుపాటి నరసింహ స్టేజ్ ఏర్పాటు చేసినట్లు, యెట్టం కోటయ్య రూ. 2,500లను విరాళంగా ప్రకటించినట్లు పేర్కొన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు



ప్రశంసాపత్రం అందుకుంటున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి గురువారం ముఖ్యఅతిథి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార కార్పొరేషన్ చైర్మన్ ఎన్.ప్రీతమ్, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు.

– వనపర్తి



ఎం.నగేష్, (అదనపు కలెక్టర్, రెవెన్యూ) | మల్లయ్య, (ఈఈ, పంచాయతీరాజ్) | మేఘారెడ్డి, (ఈఈ, మిషన్ భగీరథ) | చైతన్య గౌడ్ (జిల్లా కో-ఆర్డినేటర్, వైద్య ఆరోగ్యశాఖ) | రంగారావు (సూపరింటెండెంట్, జీజీహెచ్) | రఘునాథరెడ్డి (డీఎల్‌పీఓ) | జయచంద్రమోహన్ (డీఎంహెచ్‌ఓ) | యాదయ్య (జెడ్పీ సీఈఓ)



లక్ష్మీబాయి (డీడబ్ల్యూఓ) | సీతారామ్ (డీపీఆర్‌ఓ) | కిషన్ (సి-సెక్షన్, కలెక్టరేట్) | మదన్ మోహన్ (డి-సెక్షన్, కలెక్టరేట్) | రమేష్‌రెడ్డి (తహసీల్దార్, అమరచింత) | శ్రీకాంత్‌రావు (డీటీ, కలెక్టరేట్) | నాగేందర్ (డీటీ, ఆర్డీఓ కార్యాలయం) | శివకుమార్ (డీటీ, కొత్తకోట)



మధుసూదన్ (ఆర్‌ఐ, వనపర్తి) | శంకర్ (హెచ్‌హెచ్‌పీ, కలెక్టరేట్) | తిరుపతి (హెచ్‌హెచ్‌పీ, కలెక్టరేట్) | కిరణ్‌కుమార్ (సీసీ, కలెక్టరేట్) | శ్రీకాంత్ (టీసీఓ, కలెక్టరేట్) | శ్రావణ్ (ఓఎస్, కలెక్టరేట్) | రాందాస్ తేజావత్, ఏఎస్పీ | అంజద్ (ఎస్‌ఐ, షీ టీమ్) | జలంధర్‌రెడ్డి (ఎస్‌ఐ, వనపర్తి రూరల్) | ఎండీ గౌస్‌పాషా (డీఎస్‌బీ, వనపర్తి) | కృష్ణసాగర్, హోంగార్డ్



చంద్రశేఖర్, హెచ్‌సీ | చంద్రారెడ్డి, ఏఎస్‌ఐ | గీత (పీసీ, వనపర్తి) | సుమన్, (జూ.అ. పోలీస్‌శాఖ) | సుగుణ, హెచ్‌సీ | డా. రాంచందర్‌రావు (పీఓ, హెల్త్ డిపార్ట్‌మెంట్) | డా. పరిమళ (పీఓ, హెల్త్ డిపార్ట్‌మెంట్) | యుగంధర్ (కో-ఆర్డినేటర్, విద్యాశాఖ) | కురుమూర్తి (డ్రైవర్, కలెక్టరేట్) | ఇషాన్ (డీఈఓ, పౌరసరఫరాలశాఖ) | శివాజీ (వెటర్నరీ అసిస్టెంట్)

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ఆత్మకూర్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ విద్యను అభ్యసించిన విద్యార్థిని మంజుల ఎంఏ ఇంగ్లిష్ అర్థశాస్త్రంలో సీపీజీఈటీ ప్రవేశ పరీక్షల్లో రాష్ట్రవ్యాప్తంగా 53వ ర్యాంకును సాధించి సత్తాను చాటింది. ప్రభుత్వ కళాశాల నుంచి విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంతో ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్, అధ్యాపకులు చక్రపాణిరెడ్డి, షకీల్‌అహ్మద్, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, అంజలన్న, గిరీధర్, సురేష్, విద్యార్థులు అభినందించారు.

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్లపల్లితండా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఆటలు, నృత్యాలు ప్రదర్శించిన విద్యార్థులకు గురువారం గిరిజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బాల్యనాయక్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాంతమ్మ, పంచాయతీ కార్యదర్శి నర్మద, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గిరిజనులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండలంలోని కల్వరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతేడాది 10వ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన పలువురు రూ.42వేల నగదు ప్రోత్సాహకాన్ని గురువారం పాఠశాలలో అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వినోద్‌కుమార్, గౌతమ్, ఎండీ తహిమీన్‌కు అమెరికాలో స్థిరపడ్డ పర్వత్‌రెడ్డి సింధూరెడ్డి రూ.15వేల నగదు, సుధర్మారెడ్డి, వెంకట్రాజయ్య 15వేలు, తంగెడంచు విజయ్‌కుమార్‌రెడ్డి రూ.10వేలు, జొల్లు నర్సింహ, అల్వాల రవీందర్‌రెడ్డి రూ.వెయ్యి చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని విద్యార్థులకు అందజేశారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగనాయక సేవాసమితి అధ్యక్షుడు ఆర్ గోపాల్‌రాజు ఆధ్వర్యంలో శ్రీరంగాపురం మండల కేంద్రంలోని కేజీబీవీ, జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో చదివి, 1, 2, 3 స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ 26,500 నగదు ప్రోత్సాహకం, మెమోంటోను అందించారు. శ్రీరంగాపురం మండల కేంద్రంలో మొదటి ర్యాంక్ సాంధించిన విద్యార్థులు సమ్రీన్, పి రాఘవేంద్ర, కవిత, సుమురిత, జి అవంతికకు ఒక్కొక్కరికి రూ 2.వేలు, రెండో ర్యాంక్ సాంధించిన విద్యార్థులు టి జయంతి, ఉషాశ్రీ, పి లావణ్య, వినయ్, లహరి, అనసూయ, మహేష్, భవ్యశ్రీకి రూ.1,500, మూడో ర్యాంక్ సాంధించిన ప్రవీన్, శాంతిరాజుకు రూ.వెయ్యి చొప్పున నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఓ వాణి, జూనియర్ కళాశాల అధ్యాపకులు కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.